# ముద్దమందారం

భారతి

పుష్యమాసం వచ్చింది! సంక్రాంతి సంబరం మొదలయింది! పల్లెపడుచులను తెల్లవారక ముందె మేల్కొల్పింది. తెలుగు ముంగిళ్ళు ముగ్గుల లోగిళ్ళుగా మారినాయి. ఆ ముగ్గుల మీద గొబ్బెళ్ళు, గొబ్బెళ్లకు గుచ్చిన బంతులు, చేమంతులు పసిమించు కళలు పెంపారగా అందాలు చిందిస్తున్నాయి!

తెలుగునాటి ఒక ముంగి యది! దాని ముందు తల తెలవారక ముందె నిల్చున్నాను గలగల నవ్వుతూ ఒకరి నొకరు పలుకరించు కొన్నారు అక్కడ చేరిన కన్యలు వాళ్ళు ఐదుగురు. చలిగాలి చురకల్ని లెక్కచేయక, పెంపెక్కిన ఐక్యమత్యముతో ఐదుగురు ఆ ముంగిటిని చీపుళ్లతో శుభ్రపరచారు కళ్లాపి చల్లారు అందరూ కలిసి ఆలోచించారు

రెండు అష్టదళ పద్మ ఆకృతిగల రంగువల్లులను వేయడానికి తీర్మానించు కొన్నారు ముగ్గు పాత్రలు చేపట్టారు శ్రద్ధగా నేలమీద చుక్కలు పెట్టారు చుక్కల ప్రక్కల నుంచి వ్రేళ్ళు ముందుకు సాగిస్తూ ముగ్గుల గితలు గీశారు. అరగంట కాలం మించకముందే, అందాల అష్టదళ పద్మము ఆకారంలో అద్భుతమైన రంగవల్లులు రెండు ముంగిట ముద్దులొలుకుతూ మూర్తిభవించాయి!

అంతసేపు నా ఆ ముంగిట నిల్చునియున్నా, ఆ ఐదుగురిలో ఏ ఒక్కరూ నన్ను గమనించ లేదు వాళ్ల పనిలో వాళ్ళు చెదరని ఏకాగ్రతతో నిమగ్నులై యున్నారు వాళ్ళు గిసిన పద్మాల ముగ్గులు రెండూ కూడ విసమంత వ్యత్యాసము లేకుండా ఒకే తీరున కన్పిస్తూ కన్నులకు వింత గొల్పుతున్నాయి! మనస్సు నాకట్టుకొంటున్నాయి! తన్మయత్వంతో వాటిని చూస్తున్నాను! "సమంగా, చక్కగా కుదిరాయికదే రెండూ" ఒకమ్మాయి అన్నది

అవునవునన్నారు మిగిలిన వాళ్ళు వాళ్లందరూ కలిసి మరో మారు ముగ్గుల్ని చూచుకొన్నారు సంతృప్తితో లేత నవ్వులు చిందించారు. ఆ నవ్వులు వాళ్ల మనస్సులోని ఆనందాన్ని వ్యక్తీకరించాయి!

"ఇక గొబ్బెళ్ళు చేద్దాం పదండి' అనుకొంటూ వాళ్ళు ఐదుగురు చకచకా యింటి వీధి వాకిలి లోనికి ప్రవేశించారు ముంగలి పెరటిలో గొబ్బెళ్ళు చేస్తున్నారు స్పష్టంగా గుమ్మంలో నుంచి వాళ్ళు కన్పించక పోయినా, వాళ్ల మాటలు విన్పిస్తున్నాయి నాకు

నేను వాళ్ళు వేసిన ముగ్గుల అందాలను పరికించాను నిశితంగా పరిశీలించాను అవి వాళ్లలోని కళాతృష్ణను, కళానైపుణ్యాన్ని, కార్యదీక్షను ఏకాగ్రతను చెప్పక చెప్పుతూ యోగ్యతా పత్రాన్ని అందిస్తున్నాయి!

పెరటిలో నుంచి వీధి వాకిలికి వచ్చారు నలుగు రమ్మాయిలు వాళ్ల చేతుల్లో గొబ్బెళ్ళు ఉంచిన పెద్ద పెద్ద పలకలు ఉన్నాయి ఆ పలకలను రెండు ముగ్గుల మధ్యనున్న భూమి మీద ఉంచారు నలుగు రమ్మాయిలు తలకొక గొబ్బెను చేతిలోకి తీసికొని వాటిని ఒక ముగ్గులో చతురస్రముగా నాలుగు మూలల పెట్టారు ఆ తరువాత మిగిలిన గొబ్బెళ్లను ఆ ముగ్గులో కన్పించే పద్మం అష్టదళాల మీద వరుసగా అందంగా ఉంచారు రెండవ ముగ్గు మీద కూడ అలాగే అందంగా గొబ్బెళ్లనుంచారు

"ఏమే ముద్దమందారం" అని నలుగురూ ఒకేసారి పిలిచారు పిలిచారు అనడం కన్న అందంగా



అరదారు అంటె సబబుగా ఉంటుంది వెను వెంటనే, "ఇంకా నీ గొబ్బెళ్ళు పూర్తి కాలేదా" అని ప్రశ్నించారో లేదో ఆ అమ్మాయి ఒక పలక మీద ఒక పెద్ద గొబ్బెను పెట్టుకొని వచ్చింది అప్పటికి కొంచెం వెలుగు వచ్చింది ఆ వెలుగును పొగ మంచు ఎదిరిస్తోంది ఐనా ఆమె మూర్తి స్పష్టంగానే కన్పించింది ఆ అమ్మాయి మిగిలిన నలుగురి కన్ననూ ఒకింత లావు, లావుకు తగిన ఎత్తు ఉంది. ఎర్రగా, ఎంచక్కా ఉంది ఆ అమ్మాయిని చూడగానే–

"మరుడు శృంగార లక్ష్మి చిత్తరువు నెఱయ
వ్రాసి తెమ్మెర లాయువు వ్రోసినట్లు



సుందరాకృతి త్రైలోక్య సుభగయయ్యె
శైల సంజాత యౌవన సంగమమున."

అను పద్యము నా జ్ఞాపకాలలో కదలింది. ఆమె హంస నడకలతో తన చెలికత్తెలను చేరుకొన్నది.

"ఇంతసేపా" ప్రశ్నించింది ఒక పిల్ల.

"ముగ్గు మీద అడుగు వేయకుండా చూచుకొని

నడువు హెచ్చరించింది రెండవ పిల్ల

గొబ్బిళ్ళు తొక్కేవు జాగ్రత్త కొంచెం హెచ్చు స్థాయిలో హెచ్చరించింది మూడవ పిల్ల

నిదానంగా పెట్టు సూచన యిచ్చింది నాలుగవ పిల్ల

నలుగురిలో ఏ ఒక్కరికి జవాబు నివ్వకుండా ఆమె తను తెచ్చిన పెద్దగొబ్బెమ్మను రెండు అరచేతుల మధ్యన పొదవి పట్టుకొని ఒక ముగ్గు మధ్యలో – ఆ నలుగురూ మొదట ఉంచిన నాలుగు గొబ్బెళ్ళ మధ్యన ఉంచింది రెండవ ముగ్గులో ఉంచేందుకు చేసిన మరో పెద్ద గొబ్బెను తీసికొని వచ్చేందుకు ఆమె వీధి గుమ్మంవైపు సాగిరది ఆమెను వెన్నంటాయినా చూపులు

ఘననితంబములు సన్నని కౌను నిడువైన
జడయుఁగదలి యాడ చాన నడచె

అంటూ నాకవి హృదయం కూనిరాగం తీసింది ఇంతలో నే ఆమె మరో పెద్ద గొబ్బెను తీసికొని వచ్చి రెండవ ముగ్గునడ్మి మధ్య నుంచింది!

చూడండే మీరు పెట్టిన బంతి చేమంతి మల్లి జాజి గొబ్బెళ్ళకన్న నా ముద్దమందారం గొబ్బెయ ఎంత అందంగా ఉందో' అని తనకు తాను మురుస్తూ అన్నది

ఆమెను చూస్తూ ఆమె తెచ్చిన గొబ్బెళ్ళు రెండింటికి అలంకరించిన ముద్దమందారాలను నేను ప్రత్యేకించి గమనించనే లేదు ఆమె మాటలు విన్నాక గమనించాను నిజమే ఆ పెద్ద గొబ్బె ముద్దమందారం గుత్తిలా ఎంతో ముద్దుగా ఉన్నది అప్పుడే గమనించాను ఆ పెద్ద గొబ్బెకు నాలుగు పక్కలా ఉన్న నాలుగు చిన్న గొబ్బెళ్ళను ఒక దానికి మల్లెలు మరొక దానికి జాజులు ఇంకొక దానికి బంతులు, వేరొక దానికి చామంతులు అలంకరించి ఉన్నాయి బంతులు చామంతులు అలంకరించడం చూచాను కాని మల్లెలు జాజులు ముద్దమందారాలు గొబ్బెళ్ళకు గుచ్చడం చూడడం నా జీవితంలో అదే మొదటిసారి

మేము కాదన్నామటే గౌతమి! అంది మొదటి పిల్ల

కాదంటే మాత్రం నీవు ఊరుకొంటావటే కృష్ణవేణి!' అంది రెండవ పిల్ల

కాదంటే మా పీకలు నొక్కేయువూ పినాకిని అంది మూడవ పిల్ల

"నీ ముద్దమందారమే బంతి, చేమంతి మల్లె జాజి ఉన్నింటికన్నను బొద్దుగా, ముద్దుగా ఉంది కాని యీరోజు నీ పుట్టిన రోజు కదా అందరినోళ్ళు తీపి చేస్తానన్నావు మరచి పోకు త్రివేణి అంది నాల్గవ పిల్ల,

అందరూ స్నానాలు చేసిరండి, దేవుడికి చక్కెర పొంగలి నివేదన చేసి ఆ నైవేద్య ముతో మీ నోళ్ళు తీపి చేస్తాను అంది ఆమె

ఆ తరువాత ఆమె ఆ నలుగురి అదేవీధి గుమ్మంలో నుంచి లోనికి వెళ్ళారు ఆ వీధి గుమ్మం చుట్టూ ఉన్న ప్రహరి గోడ మధ్యన ఏ ఐదారు కుటుంబాల్లో ఉండి ఉండవచ్చు ననిపించింది.



హరితో రంగ హరి

చిత్రకారుడు కె మురళీప్రసాద్

# ముద్దమందారం

వాళ్ళంతా ఆ కుటుంబాలకు చెందిన పడుచులు అని ఊహించాను

ఒంటరిగా ఆ ముంగిటి ముందే నిల్చున్న నేను ఇంతకూ ఆమె పేరు ఏమిటా? అనే సందిగ్ధంలో పడ్డాను గౌతమి అని ఒకరు కృష్ణవేణి అని ఇంకొకరు 'పినాకిని అని వేరొకరు 'త్రివేణీ అని మరొకరు సంబోధించారు ఈ నాలుగు పేరులలో ఆమె పేరు ఏదయి ఉంటుందో ఎంత ఆలోచించినా నాకు అంతుబట్టలేదు అప్పటికే యించు మించుగా తెల్ల వారింది నేను ఆ ముగ్గుల్ని మరో సారి కళ్ళార చూశాను వాటి మీద అలంకరించిన ముద్దమందారం బంతి చామంతి' మల్లె జాజి గొబ్బెళ్ళను మనసార పరికించాను మనసులో ఆ ఐదుగురు కన్యల ముచ్చట్లు, మురిపాలు తలచు కొంటూ నా మిత్రుని ఇల్లు చేరుకొన్నాను

నేను మా మేనకోడలి పెళ్ళి శుభలేఖను ఆ పల్లెటూరిలో ఉంటున్న నా బాల్య మిత్రుడికి స్వయంగా ఇవ్వడాని కని బయలు దేరాను నేను బయలు దేరిన రైలు తెల తెలవారక ముందు అక్కడకు చేరింది మిత్రుడి ఇల్లు చేరానో లేదో వాడు నన్ను ఎంతో ప్రేమతో కౌగిలించుకొని లోనికి తీసుకు వెళ్ళాడు వాడి భార్య కూడ నారాకకు ఎంతో సంతోషించింది దంత ధావనం స్నానం వగైరా పూర్తి చేసి కొన్న తరువాత చావడిలో కూర్చున్నాను పల్లెటూరిలో ఉంటున్నా మావాడు చావడిని సిట్టింగ్ కమ్ డైనింగ్ రూము వలె చేసి చాల శుభ్రంగా ఉంచాడు

మావాడి భార్య డైనింగు టేబిలు మీద ఇడ్లీలు పూరిలు ప్లేట్టులో పెట్టి రండి అంటూ మాయిద్దరిని పిలిచింది మేము టేబిలు ముందు కూర్చున్నామో లేదో అన్నయ్యా వదినా అంటూ పరుగున లోనికి ప్రవేశించిన ముద్దమందారం పిల్ల నన్ను చూచి చటుక్కున నిల్చిపోయింది

రా త్రివేణీ! వీడు మావాడేలే అన్నాడు నా మిత్రుడు

ఆమె తన చేతిలోని స్టీలు గిన్నె టేబిలు మీద ఉంచుతూ ఈ రోజు నాపుట్టిన రోజు, అన్నదో లేదో మావాడు అందుకొని –

దేవుడికి చక్కెర పొంగలి నివేదన చేశావు, ఆ నైవేద్యం తెచ్చావు మానోళ్ళు తీపి చేయడానికి అంతేకదూ' అన్నాడు

కూర్చో త్రివేణి నీవు కూడ ఫలహారం చేయి అన్నది మామిత్రుడి భార్య

వద్దు వదినా త్వరగా ఇంటికి వెళ్ళాలి అదిగాక యీ రోజు నేను ఎవరింట్లోనైనా తింటే మా అమ్మకు ఎంత కోపం వస్తుందో నీకు తెలుసుగా వస్తా అని ముందడుగు వేసి మళ్ళీ వెనక్కు తిరిగి నన్ను చూసి వస్తానండి అని నమస్కరించి మరి వెళ్ళింది పల్లె పడుచు అయినా పట్నం యువతుల్లో 'విద్యా వంతుల్లో కూడ లేని సంస్కారం' ఉంది అని నాతో నేనే ఆమెను అభినందించాను

'రైలు దిగివస్తూ ఒక ముంగిలి ముందు ఐదుగురు అమ్మాయిలు నిలిచి వాకిలి చిమ్మి ముగ్గులు వేసి గొబ్బెళ్ళు పెడుతూంటే చూస్తూ నిలబడ్డాను మరి తెల్ల వారకముందే నీ వీది తలుపులు తట్టి నిన్ను చికాకు పరచడం ఇష్టం లేక ఆ ఐదుగురిలో యీ అమ్మాయీ ఉంది ఈ అమ్మాయిని వాళ్ళు తలకొక పేరున పిలిచారు నేను నా వాక్యం పూర్తి చేయక ముందే నామిత్రుడందు కొన్నాడు –

గౌతమి, కృష్ణవేణి పినాకిని త్రివేణి అంటూ ఒకరొకరు పిలిచి చివరికి అందరూ ముక్త కంఠంతో 'ముద్దమందారం అని ఉంటారు అంతేకదూ అని నవ్వాడు ఆ తరువాత –

మిత్రమా అన్ని పేర్లు ఆ అమ్మాయివే! ఆ అమ్మాయికి ముగ్గురు మేనమామలు రాజమండ్రిలో ఉండే పెద్దమామ గౌతమి అని విజయవాడలో ఉండే చిన్నమామ కృష్ణవేణి అని నెల్లూరులో ఉండే బుల్లిమామ పినాకిని' అని ఆ

పిల్లకు పేరు పెట్టమని పుట్టిన వెంటనే వారి చెల్లాయికి అంటే ఆ అమ్మాయి తల్లికి తల కొక ఉచిత సలహా పడేశారు ఐతే వాటిలో ఒక పేరు ఎంచుకొని నామకరణం చేస్తే మిగిలిన ఇద్దరికి తీవ్రమైన కోపం రాగలదని ఇరవై యొకటవ రోజున పేరు పెట్టడమే మానుకొన్నారు పేరు లేకుండానే బుజ్జి బేబి చంటి అంటూ అందరూ పిలిచే పిలుపుల మధ్యనే ఆ అమ్మాయికి ఐదేళ్ళు నిండాయి అదృష్టం కొద్ది ఆమె తండ్రి కనకదుర్గ గుడిలో కలసిన ఒక ప్రముఖ జ్యోతిష్కుడితో ఆయన తన కూతురి నామకరణ విశేషగాద వివరించగా అతడు ఇదేమి పెద్ద సమస్యటండి' గౌతమి, కృష్ణవేణి పినాకిణి– మూడు పేర్లు కలిసి వచ్చేలా త్రివేణి అని నామకరణం చెయడం అని సలహా ఇచ్చాడు

త్రివేణి అని నామకరణం చేసి బడిలో వేసినా ఆ ముగ్గురు మేనమామలు వాళ్ళు సూచించిన పేరులతోనే పిలుస్తుంటారు ఇక ఆ అమ్మాయికి ముద్దమందారం అంటే ఉన్న పిచ్చి యింతా అంతాకాదు ఈ కారణంగా ఊళ్ళో ముత్తైదువలు, ఆమె చెలికత్తెలు ముద్దమందారం అని సంబోదించడం మొదలు పెట్టారు ఇలా ఆ అమ్మాయికి ఐదు పేర్లు ఏర్పడినాయి అని తన ఉపన్యాసం పూర్తి చేశాడు ఇంతకూ ఆ ముద్దమందారం మావాడికి దూరపు బంధువే అన్న విషయం అతడి బార్య వివరించింది

# బంతిపువ్వు!

ప్రకృతి ఒళ్ళో
ఆకు పచ్చటి పొత్తిళ్ళలో
మళ్లీ
కళ్ళు తెరిచింది బంతిపువ్వు'
తెలుగు వారి
అసలు సిసలు పువ్వు'
జానపదుల సిగలలో
విరబూసె నవ్వు'
చామంతికి స్వంత అక్క
బంతి పువ్వు'
ఇంతుల ఉల్లంతో
పూల జల్లు'
సంక్రాంతికి సంకేతం
బంతి పువ్వు'
జగతికి నీరాజనం
అర్పించే పసిడి నవ్వు'

-కొడిమెల శ్రీరామమూర్తి

# ముద్దమందారం

నేను ఆ రోజు రాత్రికే తప్పనిసరిగా ప్రయాణం కావల్సి ఉంది త్రివేణి కాస్సేపు కూర్చుంటుందేమో తను తెచ్చిన గొబ్బెళ్ళకు బంతులు, చేమంతులూ గుచ్చకుండా ముద్ద మందారాలు ఎందుకు గుచ్చిందో, ఆ పువ్వులంటె అమెకు ఎందుకంత ఇష్టమో ప్రశ్నించి తెలుసుకుందామనుకున్నాను కాని, ఆమె వచ్చి వచ్చినట్లే వెళ్లిపోయింది మళ్లీ వస్తే బాగుండు ననుకొన్నాను

నా మిత్రుడు వాడి బార్య ఊళ్లో పంచాయితి ఆపీసరు కూతురు కొడుకు పుట్టిన రోజంటూ బయలుదేరారు నన్ను కూడ రమ్మన్నారు

మీ ఊళ్లో అందరి పుట్టిన రోజులు ఈ రోజునేనా అంటూ జోక్ చేసి నేను రాను మీరిద్దరూ వెళ్లి త్వరగా వచ్చెయండి అని చావిడిలో కూర్చుని ఆ రోజు దినపత్రిక చూస్తున్నాను పది పదిహేను నిముషాలు గడిచాయి'

అప్పుడే త్రివేణి వచ్చింది నన్ను చూచి సన్నగా నవ్వి నిలబడకుండానే మా వాడి ఇళ్లంతా వెదికింది బయట చావిడిలోకి వచ్చి అన్నయ్యా వదినా ఎక్కడికి వెళ్లారు? తియ్యగా ప్రశ్నించింది విషయం చెప్పాను

మరో పది నిమిషాలలో వచ్చేస్తారు కూర్చో అన్నాను కూర్చోడమా వద్దా అని ముందు కొంత సందేహించినా, తరువాత కూర్చుంది ఆమె ఉన్నత సంస్కారాన్ని హృదయంలో అబినందించాను

త్రివేణీ నీకు ముద్దమందారం అంటె అంత పిచ్చి ఎందుకు? ప్రశ్నించాను

పిచ్చా మీకు కూడ లోకువై పోయానన్న మాట


వేటపడింది!
ఇద్దరు కృష్ణులు ఏకకాలంలో
ఒక రాధని అల్లరిపెట్టిన వైనం....
హాస్యంతో సస్పెన్స్ కలిపిన
హ్యూమర్ క్రైమ్ నవల_
యండమూరి
వీరేంద్రనాథ్
ఒక రాధ ఇద్దరు కృష్ణులు
వెల: 18 రూ.
పుస్తకం ధర MO చేయండి
పోస్టుఖర్చులకు VP లో,
పుస్తకం పంపగలం!
నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్• విజయవాడ-520002
NBH 85/2

DISCO
మ్యూజికల్ కాలింగ్ బెల్
చిరుమువ్వల సవ్వడిలా
సంగీతం వినిపిస్తుంది
జపాను సాంకేతికులచే రూపొందించబడినది.
* కరెంట్ గాని, బ్యాటరీ గాని అవసరం లేదు
ఫ్లాట్స్, ఆఫీసులు, ఫ్యాక్టరీలు, ఛేంబర్స్ మొ॥
విరివిగా ఉపయోగించబడుతోంది.

డబ్బు తిరిగి చెల్లించే షూరటీపై
ధర రు. 115/- పోస్టేజి రు 15/-
పోస్టేజి ఛార్జీలు ముందుగా మనిఆర్డరు అందిన వెంటనే రు 115/- లకు వి.పి పి పార్శిల్ పంపబడును.
సంగీతం ద్వారా
వ్యక్తులను పిలవడం
ఒక అనుభూతి
YOUNG INDIA TRADING CORPORATION
161/1 Mahatma Gandhi Road, Calcutta-700 007.

బుంగ మూతి పెట్టింది

త్రివేణీ, ఎచ్చి అంటే అధిక ఇష్టం అని నా భావం అంటూ సంజాయిషీ చెప్పాను

అసలు నాకు ముద్దమందారం అంటే ఇష్టమని మీకు ఎవరు చెప్పారు? మా వదినా లేక అన్నయ్యా? ప్రశ్నించింది

వాళ్ళెవ్వరూ కాదు ఈ ఊళ్ళో దిగగానే యీ యింటికి రాకముందే నేను గ్రహించిన నిజం అది అని జవాబిచ్చాను

ఎలా గ్రహించానని ఆశ్చర్యపడకు త్రివేణీ నేను రైలు దిగి వస్తూ మీ ముంగిట ముందు నిలుచున్నాను నువ్వు నీ మిత్రురాండ్రు వాకిలి చిమ్మడం ముగ్గులు వెయడం, గొబ్బెలు పెట్టడం అంతా సాంతం చూశాను అప్పుడు ఆ నలుగురమ్మాయిలు అన్న మాటలను బట్టి నీవు పెట్టిన పెద్ద పెద్ద ముద్ద మందారం గొబ్బెళ్ళను చూచి పై నిజాన్ని గ్రహించాను అని వివరించాను

అప్పుడు మీరు అక్కడే వున్నారా? నేను గమనించనే లేదు అన్నది ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ!

నీవే కాదు త్రివేణీ, నీ స్నేహితురాళ్ళు కూడా నన్ను గమనించలేదు మీరంతా మీ పనిలో నిమగ్నులై యున్నారు నిజానికి మీ పనుల్లో మీరు చూపిన ఏకాగ్రత చూచి ఎంతో మురిసిపోయాను

వాళ్ళు నాకు చెల్లెళ్లేలెండి' మా పెద్దనాన్న చిన్నాన్న పిల్లలు ఐనా మేము ఐదుగురం స్నేహితుల్లానే ఉంటాము త్రివేణి పలికింది

అలా ఉండడమే మాకిష్టం' అని వ్యాఖ్యానించింది

నిజమే త్రివేణీ బంధుత్వంకన్న స్నేహం చాల విలువైనది స్వచ్ఛమైనది' అన్నాను నేను

నీకు ముద్దమందారం అంటే ఎందుకు అంత ఇష్టమో చెప్పావు కాదు మళ్ళీ ప్రశ్నించాను

చెప్పుతా వినండి అన్నది త్రివేణి చూడండి సంక్రాంతి ముందు రకరకాల పూలు, రంగు రంగుల పూలు పూస్తుంటాయి ముఖ్యంగా బంతులు చామంతులు, మల్లెలు జాజులు విరగబూస్తాయి మంచినీరు పోసి, ఎరువు వేసి పెంచిన ముద్దమందారం చెట్లు కూడ ఎంతో బొద్దుగా ముద్దుగా ఉండే పూలు పూస్తాయి అందరూ గులాబీ గులాబీ అని మురిసిపోతారు కాని, గులాబి పూల డీప్ స్మెల్ నాకెందుకో నచ్చదు ఆ గులాబి రేకులలా, ముద్దమందారం పువ్వు రేకులు ఒకింత కన్పించినా, ఆ గులాబి రేకులలా మరి రాలిపోయి చికాకు కలిగించవు ముద్దమందారం పెద్ద వాసనలేని పూవు అని కొందరు అనుకొంటారు అది వాళ్ల తెలివి తక్కువతనం ఎందుకంటారా? అని కొంచెం ఆగి

నిజానికి, ముద్దమందారం చాల లైట్ బట్ స్వీట్ స్మెల్ కలిగి ఉంటుంది ఆ సుగంధం అంటే నాకు చాల ఇష్టం ఇక ముద్దమందారంతో చేసిన తలనూనె కురులను విరివిగా పొడవుగా పెంచుతుంది నా జడ చూడండి అని తన జడను ముందుకు తీసి చేతితో ఎత్తి చూపించింది

జడను చూశాను జడ వత్తుగా పొడవుగా నల్లని త్రాచులా నిగ నిగలాడుతోంది

ఈ జడను చూశారుగా అని జడను వెనక్కు వేసింది మందార తైలం మందారం అంటే ముద్ద మందారం సుమండీ - ఆ తైలము పుణ్యమా అని అది అలా ఒత్తుగా నిడువుగా సొగసుగా పెరిగింది ముద్దమందారంతో చేసిన తల నూనెకు, మరి యే పువ్వుతో చేసిన తలనూనె కూడ సరితూగలేదండి అంది అని

మీకు కవిత్వమంటే ఇష్టమో కాదో నాకు తెలియదు కాని కవిత్వం అంటే నాకు ముద్దమందారం లా ఎంతో ఇష్టమండి అనే ఆమె

ఇష్టమా? ఎడమ కన్ను ఇష్టమా? ఇలాంటి ప్రశ్నలు వేస్తే మీరేమి జవాబు చెప్పుతారో చెప్పండి' అంటూ నన్నే ఎదురు ప్రశ్న వేసింది

బలే దెబ్బ కొట్టావే అన్నాను


కొట్టింది నేను కాదు సార్' మీరే ముందు నన్ను దెబ్బతియడానికి చూశారు ప్రతిగా ఎదురు దెబ్బ అంతే సార్' అని నవ్వుతూ అంతలోనే సిరియస్‌గా మాట్లాడటం మొదలుపెట్టింది

చూడండి ముద్ద మందారం గూర్చి వ్రాసిన కవితలు ఎలా ఉన్నయ్యో జాగ్రత్తగా వినండి అంటూ

ముద్దులొలుక జేయు ముద్దమందారంబు

## సంక్రాంతి ముగ్గు

చుక్కలు 23 నుండి 1 వరకు



అలపర్తి ఉషారాణి – నంది వెలుగు

మాటలకు అడ్డు తగులుతూ

నీవు కవిత్వం కూడా వ్రాస్తావా?' అని ప్రశ్నించాను

'ఏదో వ్రాస్తానులెండి అప్పుడప్పుడూ' కాని అది మామూలు కవిత్వమేలెండి ఐతే మంచి కవిత్వం అంటే అభిమానిస్తాను ఆరాధిస్తాను

ఒక్క ప్రశ్న త్రివేణీ' నీకు కవిత్వం అంటే ఎక్కువ ఇష్టమా ముద్దమందారం అంటే ఎక్కువ ఇష్టమా నిజం చెప్పు

మీ ప్రశ్న నాకు నచ్చలేదండి నీకు చంద్రుడంటే ఇష్టమా? వెన్నెలంటే ఇష్టమా? నీకు కుడి కన్ను

పూవులందు పెద్ద రివి నెప్పు

'ముద్దుకె ముద్దు గూర్చు

ముద్ద మందార సుమము

ముద్ద మందారాల ముద్దు మాలలు గూర్చి

సంక్రాంతి కిచ్చెద స్వాగతంబు

ఈ విధంగా కొల్లలుగా కవితలు విన్పించింది ఆ కవితలలోని కమ్మదనాన్ని వేయింతలు చేసింది త్రివేణి గొంతులోని తియదనం

ఆ తరువాత ఆ మాట యీ మాట మాట్లాడుకున్నాము కాని, ఏ విషయం గూర్చి మాట్లాడినా అదేదో సినిమాలో ఆవు కథలా ఆ

దీపావళి కథలపై వ్యాసరచన పోటీలో రెండవ బహుమతి- రు 150/- పొందిన వ్యాసం.

# నేటి సమాజానికి దర్పణం

ఆరింటిలోనూ అత్యుత్తమమైన కథని ఎన్నిక చేయటం కష్టమే అనిపించింది అయినా ఒక్కో కథను రెండేసిసార్లు చదివి నా దృష్టిలో ఆయా కథల స్థానం విలువనుబట్టి సమీక్షించటానికి సాహసిస్తున్నాను

ఆరు ఉత్తమ కథల్లోనూ అత్యుత్తమ మైనది ఖాండవదహనం ఈ కథా నాయకుడు కరుణాకర్ విద్యాధికుడైన పేదవాడు సంపాదించిన సర్టిఫికెట్లు పొట్ట నింపలేవని తెలుసుకుని పాత కాగితాల వ్యాపారాన్ని స్వయం ఉపాధిగా చేసుకుని అందులోనే రాణించాలనే పట్టుదలతో కృషి చేసి రెండుమెట్లు పైకెక్కుతాడు మరో నాలుగు మెట్లు పైకెక్కుదామని అనుకునేంతలోనే అతని కలలు కల్లలవుతాయి అతని ఊహలు కోరికలు, శ్రమ శక్తి అన్నీ స్వార్థపరుల ఖాండవదహనంలో బూడిదైపోతాయి మన దేశంలోని నేటి నిరుద్యోగ రక్కసి నిజస్వరూపాన్ని, స్వార్థపరుల కుటిల నీతిని కళ్లకు కట్టినట్లు చూపించి, నేటి మన సమాజానికి దర్పణం పట్టింది ఈ కథ

ఆరు కథల్లోనూ రెండవస్థానం ఓనమాలు ది నీడ నివ్వకుండా ఎత్తుగా పెరిగిన అశోక వృక్షాల్లాంటివి నేటి మన విద్యాలయాలు విద్యార్థుల తెలివి తేటలతో నిమిత్తం లేకుండా విద్యను అంగట్లో అమ్మచూపుతున్న రోజులివి ఆచరణకు నోచుకోని ఆశయాలు వుండీ, ఉద్యోగ నిర్వహణలో అశక్తుడై ఎవ్వరికీ ఏ సహాయమూ చేయలేని నిస్సహాయుడు ఈ కథలోని కాలేజీ ప్రిన్సిపాల్ తెలివైన తన రెండో కుర్రాడికి కాలేజీలో డొనేషన్ కట్టలేక పోయినా, ప్రిన్సిపాల్‌గారి అమ్మాయిని పైసా కట్నం లేకుండా తన పెద్ద కోడలుగా చేసుకోవటానికి ముందుకొచ్చిన పెద్దమనిషి శివరామయ్య జీవితాలకు డబ్బు అవసరమే- కాని డబ్బే జీవిత సర్వస్వం కాదు అనే తన అభిప్రాయాన్ని ఆచరించి చూపిన మహనీయుడాయన నిజంగా ప్రిన్సిపాలుగారు శివరామయ్య దగ్గర జీవితమనే చదువులో ఓనమాలు నేర్చుకున్నారు జీవితమనే చదువులో ప్రతి ఒక్కరూ తప్పక చదవాల్సిన ఓ మంచి పుస్తకం ఈ కథ

నాకు నచ్చిన మూడవ కథ భిన్నరూపాలు కట్నాల కోసం, కానుకల కోసం ఆడపిల్ల తండ్రిని అగచాట్లకు గురిచేసే పెండ్లి కొడుకు తల్లి, దుద్దుకోసం చెవి తెంచే దొంగ ఇద్దరూ ఒకటే! రూపాలు వేరైనా వారి ఇరువురి ప్రవృత్తి ఒకటే! కట్నాలు కానుకలు అంటూ ఆడపిల్ల తండ్రిని హింసించే వియ్యపురాళ్ళకు ఒక చక్కని గుణపాఠం భిన్నరూపాలు

ఇహపోతే నాల్గవ స్థానం సుమతి ది నాగరికుల మంటూ బురఖాలు కప్పుకుని అనాగరికతలో అలమటిస్తున్న అభాగ్యులకు చీకటిలో దారి చూపిన చిన్నారి సుమతి అందరికీ సుమతి లాంటి వారి సాయం కావాలి- తప్ప సంక్షేమం అక్కరలేదు ఎవరి ఆకలి వారిది ఎవరి దాహం వారిది చివరకు తాతయ్యకు సుమతి, సుమతికి తాతయ్య మిగిలార్స్ కథలో ప్రతి మనిషి 'నేను నిజంగా మనిషినేనా? అని తనను తాను ప్రశ్నించుకునేలా చేసింది సుమతి

అయిదవది సావిత్రి పెళ్లి ఆగిపోయింది జీవితంలో ఏ ఆనందం ఎరుగని సావిత్రి నలుగురు పిల్లలకు తల్లిగా, ప్రభాకరంగారి రెండో భార్యగా ఆ యింటికి వెళ్లటానికి సంబరపడింది కాని ప్రభాకరం మాస్టారికి ఇరవై ఏళ్ల మరదలు అర్థాంగిగా రాబోతోందని తెలిసి నీరుకారి పోయింది సావిత్రి నేటి మన సమాజంలో మధ్య తరగతి ఆడపిల్ల పెళ్లి ఒక తెగని సమస్య వయోబేధం చూడకుండా పిల్లని ఓ అయ్యచేతిలో పెడితే అదే చాలనుకునే రోజులివి అందుకే సావిత్రి పెళ్లి ఆగిపోయింది ఈ కథ పేరు సావిత్రి పెళ్లి అని మాత్రం పెట్టివుంటే పెళ్లి ఆగిపోయిన విషయం పాఠకులు కథ చివరలో మాత్రం తెలుసుకునే వారు ఆగిపోయింది అని ముందే చెప్పటంతో ఎలా ఆగిపోయిందా? అని మాత్రమే ఈ కథ చదువుతారు

చివరి కథ దేవమ్మ ఆమె శకునం వస్తే చాలు కనకం కురుస్తుందనే నమ్మకంతో ఒక శునకాన్ని దేవతగా, దేవమ్మగా ఊహించుకున్నాడు రిక్షా రామదాసు కాని చివరకు రామదాసు ఊహలు తారుమారయ్యాయి కట్టుకున్న మొగుణ్ణి కాదని పరాయి మగాడితో లేచిపోయింది దేవమ్మ రామదాసు ఆమెను దేవతాస్థానం నుంచి పడదోసి దెయ్యంగా భావించాడు శీలంలేని ఆడది అందరి దృష్టిలోనూ విలువలేనిదే! ఈ సత్యాన్ని చెప్పడానికి రచయిత కథ అల్లిన తీరు కమనీయంగావుంది

– వక్కలంక రామారావు

# ముద్ద మందారం

అమ్మాయి 'ముద్దమందారం ప్రసక్తి తెస్తూనే ఉంది

నేను నీ స్నేహితురాళ్ళ పేర్లేమిటని ప్రశ్నించాను

బంతి, చేమంతి, మల్లి, జాజి అని గడగడా చెప్పింది ఇవేమి పేర్లు అనుకోకండి. ఆ నలుగురికీ ఆ నాలుగు రకాల పూలంటే ఇష్టమండి వాణికి 'బంతి' రాణికి 'చామంతి', కమలకు 'మల్లి', విమలకు జాజి, చాల ఇష్టం అందుకే వాణి, రాణి, కమలా విమలా అనకుండా 'బంతి, చేమంతి, మల్లి జాజి' అని చెప్పేశాను' నేను వాళ్లను అలానే పిలుస్తాను

వాళ్ళందరూ కలిసి నిన్ను 'ముద్దమందారం అని పిలుస్తారు మరి యీ విషయంచెప్పవే అన్నాను

'పోండి' అంది సిగ్గుతో చిరునవ్వు చిందిస్తూ ఆ చిరునవ్వుకు స్పందించిన త్రివేణి బుగ్గల కిరుప్రక్కలా రెండు సొట్టలు ఏర్పడి ఆమె ముఖానికి మరింత అందాన్ని అద్దాయి

ఈ రోజు నీ పుట్టిన రోజు పండుగ కదూ, ఒక మంచి కానుక ఇస్తాను తీసుకొంటావా' ప్రశ్నించాను

'సార్ నాకు కానుకలు తీసికొనే అలవాటు లేదు. ఈ నిజం వదినకు, అన్నయ్యకే కాదు నాకు తెలిసిన వాళ్లందరకూ తెలుసు కానుకలు పుచ్చుకోవడం పట్ల తనకున్న తీవ్ర అయిష్టాన్ని వ్యక్తం చేస్తూ, లేచి నిల్చబడుతూ

ఒక్క నిముషం కూర్చో త్రివేణి అంటూ నేను ప్రక్కనున్న కలం, కాగితం అందుకొన్నాను అందుకొని ఈ కాగితం మీద నాకు తోచింది వ్రాసి ఇదే నా కానుక అంటూ అందించాను

త్రివేణి అందుకొంది చదువుతోంది చదివేటప్పుడు ఆమె వదనంలా పొదవిన ఆనందం నా కన్నుల కదుతూనేఉంది

చాల బాగుంది సార్, కానుకలు తీసికోవడం నాకు ఇష్టం లేకున్నా, యీ కానుకను వద్దనలేనండి అందుకే తీసుకుంటున్నాను దిన్ని నా గుండెల్లో దాచుకుంటాను అని సంతోషంగా సంతృప్తిగా పలికింది.

ప్రేమ దళమ్ములను వికసించి
అనురాగ మాధుర్యము నొలికి
గౌరవ 'ద్యుతులను విరియించి
పెంపొందు 'ముద్ద మందారము
ప్రేమ+అనురాగ+గౌరవములను
వేణిత్రయైక్య రూపంబయి
త్రివేణియై యీ తెలుగు నేల
తెరలును సంక్రాంతి శోభయై!
'ముద్దమందారము ' తీరు నను
ముద్దుగూర్చు త్రివేణి' నీదు
'పుట్టు పండువనాడొసంగెదు
గీతోపహారమ్మిదే! గొమ్ము!'

అని పాడింది నేనా కాగితం మీద వ్రాసిన గేయాన్ని' అప్పటికే పొద్దు వాలుతోంది నా మిత్రుడు వాడి భార్య రాలేదు

ప్రొద్దుగ్రుంకుతోంది వెళ్లివస్తానండీ అని అన్న త్రివేణి మీ కానుకకు మెనీ మెనీ థ్యాంక్స్ అని కృతజ్ఞతతో నమస్కరించి వెళ్లింది

నా మిత్రుడు, అతడి భార్య వచ్చి రావడంతోనే నేను తిరుగుప్రయాణం కట్టాను గొబ్బిళ్లను గుచ్చిన ముద్దమంధారం పువ్వులను, గొబ్బిళ్లను చేసిన ముద్ద మందారం పువ్వుబోణిని, బంతిని, చేమంతిని, మల్లిని, జాజిని తలచినప్పుడల్లా వాళ్ల ముచ్చట్లు దృశ్య కావ్యంలా నా ముందు ధ్వనిస్తాయి' మురిపిస్తాయి! □